



పులీ వడ్రంగి పిట్ట
అనగనగా ఒకనాడు ఒక పులి నోట్లో ఎముక ఒక్కటి చిక్కుకుపోయింది. దాపున చెట్టు కొమ్మ మీద ఉన్న వడ్రంగి పిట్ట ఈ సంగతి గమనించింది.
పులి ఎంత ప్రయత్నం చేసినా ఎముక బయటికి రాలేదు.
ఈ ఎముక ఇలా ఉన్నంతవరకూ ఆహారం తినలేను.
రోజులు గడిచాయి. పులి బాగా చిక్కిపోయింది.
ఎవరో ఒకరు వచ్చి నన్ను ఆదుకోకపోతే చావు తప్పదు.



వడ్రంగి పిట్ట ఆశ్చర్యపోయింది.
చాలా రోజులనుంచీ చూస్తున్నాను. ఏమిటి సంగతి? అలా నోరు తెరుచుకుని ఉన్నావేం?
దగ్గరికి రమ్మని పులి సైగ చేసింది.
...నోటిలో చిక్కుకున్న ఎముకను చూపింది.
ఓహో... అదా సంగతి? నేను దాన్ని తీస్తాను. అయితే ఒక మాట... నువ్వు చంపే జంతువు మాంసంలో నాకు వాటా ఇవ్వాలి.
అలాగేనని పులి తల ఊపింది.
వడ్రంగి పిట్ట పులి నోటి లోకి వెళ్ళి...



...ఎముకని నోట కరిచింది.
...రివ్వున మళ్లీ బయటికి వచ్చి...
...పైకి ఎగిరింది.
కొమ్మమీద వాలి ఎముక జారవిడిచింది.
అబ్బ... ఆకలి... ఆహారం కోసం వెతకాలి.
కొద్ది సేపటికే పులి ఒక లేడి పిల్లని చంపి, దాన్ని తినడం ప్రారంభించింది.
మిత్రమా, ఆగు! నా మాట మరి చావా! నా వాటా ఏది?



పులి వడ్రంగి పిట్టని చూసి ఏమీ తెలియనట్లు నటించింది.
ఎవరు నువ్వు? నీకెందుకు నేను వాటా ఇవ్వాలి?
వడ్రంగి పిట్ట నివ్వెరపోయింది.
ఆఁ!
నన్ను మరిచి పోయావా? నీ నోట్లో చిక్కుపడిన ఎముకని బయటికి లాగాను. నేనే నీకు గుర్తు లేనా?
పులి వికృతంగా నవ్వింది.
నీకు తెలీదా, నేను క్రూర జంతువుని. నా నోటిలోకి వచ్చినప్పుడు నిన్ను చంపక దయ తలచి విడిచిపెట్టాను. అందుకు సంతోషించు.



అదా సంగతి... విశ్వాస హీనుడా? నీ పని చెప్తా, ఉండు. నా ముక్కు సంగతి నీకు తెలీదు కాబోలు.
వడ్రంగి పిట్ట తగిన సమయం కోసం కాచుకుని కూర్చుంది. అంతలో పులి నిద్రపోయింది.
ఇదే సమయం
వడ్రంగి పిట్ట చటుక్కున తన ముక్కుతో పులి కన్ను పొడిచింది.
బాధతో పులి గాండ్రుమంది.
నా కన్ను పొడిచావు ఇంత క్రూరత్వమా?
నీకు తెలుసు. నాది సూది ముక్కు. నీ రెండో కన్ను కూడా పొడుద్దాం అనుకున్నాను. పొడవలేదు. అందుకు సంతోషించు. గాండ్రింపు తగ్గించు


తెలివయిన తాబేలు
చాలా కాలం క్రిందట ఒకచోట తాబేళ్ళు ఉండేవి. కాని ఎక్కడి నుంచో ఒక గెద్ద వచ్చి రోజూ ఒక తాబేలుని తన్నుకుపోతూ ఉండేది.
వృద్ధ తాబేలుని ఇది కలవరపరిచింది.
ఇలా అయితే ఇక్కడ ఒకటీ మిగలదు.
దీనికి ఏదో ఉపాయం ఆలోచించాలి.
అలా అనుకుని దీర్ఘకాలం యోచించింది.
అరె... మంచి ఆలోచన... అలా చెయ్యాలి!



మిగిలిన తాబేళ్లతో ఒక సమావేశం ఏర్పాటు చేసింది.
నేను చెప్పినట్టు చేస్తే బాధ తప్పిపోతుంది.
నువ్వేం చెయ్యమన్నా సరే చేస్తాం. చెప్పు.
రేపు గెద్ద వచ్చినప్పుడు మీరందరూ నీళ్లలో దాగుకోండి.
ఆ మరునాడు యథాప్రకారం గెద్ద వెంచేసింది.
త్వరగా నీళ్లోకి పొండి.
గెద్దని దగ్గరికి రానిచ్చి...
మిత్రమా, నా బంధువులందరూ నీకు ఆహారమయి పోయారు. నేనొక్కదాన్నే మిగిలాను.



నాకు బతకాలని ఉంది. నీతో పందెం కడతాను. నువ్వు ఓడిపోతే మరెప్పుడూ తాబేళ్లను తిననని మాటివ్వాలి.
గెలిస్తే?
నన్ను తిను నీ ఇష్టం వచ్చినట్టు చేసుకో
ఏమిటి పందెం?
పరుగు పందెం. నేను సముద్రంలో ఈదుతాను. నువ్వు ఆకాశంలో ఎగురు. పై వారం పందెం ప్రారంభిద్దాం.
అలాగే.
గెలవగలనన్న ధీమాతో గద్ద వెళ్ళిపోయింది.
మూర్ఖపు తాబేలు, నా సంగతి దీనికి తెలీదు.
అది కనుమరుగు కాగానే తాబేలు తనవారిని పిలిచింది.
పైకి వచ్చి నేను చెప్పినట్టు చేయండి.



నీటిలో ఒకరి పక్కనే ఒకరు కాస్తకాస్త దూరంలో ఉండండి. రెక్కల చప్పుడు వినగానే తలఎత్తి చూడండి.
తాబేళ్లు ఆ ప్రకారం చేశాయి.
వారం తర్వాత తాబేలు, గెద్ద పరుగుపందెం ఆరంభించాయి.
సిద్ధమేనా?
ఊఁ
గెద్ద రివ్వున ఎగిరింది కాని...



త ఎగిరినా తాబేలు తనకంటే ముందే కనిపిస్తోంది.
అబ్బ... అలసిపోతున్నాను. అసాధ్యపు తాబేలులా ఉందిది...
మరి నా వల్ల కాదు. ఏ చెట్టు మీదైనా వాలి విశ్రాంతి తీసుకోవాలి.
మరునాడు ముసలి తాబేలుని కలుసుకుంది.
నీదే విజయం. ఇకెప్పుడూ నేను తాబేళ్ల జోలికి పోను.

# కుందేలు, చకోరపక్షి పులి కథ





కదలనైనా లేని ఒక ముసలి పులి ఈ గొడవకి కళ్ళు తెరిచింది.
ఎక్కడి నుంచి వస్తోంది ఈ సందడి? చూద్దాం.
ముసలి పులి రావడం చూశాయి.
ఆయన్ని మన రాజుగా చేస్తే?
భలే యోచన.
ముసలిపులి వాళ్ళని సమీపించగానే —
మాకో రాజు కావాలి. మీరా భారం వహించి మమ్మల్ని పాలించండి.
కలా, నిజమా, ఎంతదృష్టం. నా దరిద్రపు దినాలు గతించినట్లే...
నాకేమీ అభ్యంతరం లేదు. కాని నాకు హింస అంటే పడదు. అవసరమైతే తప్ప నేనెవర్నీ చంపను.


ఇద్దరూ ముసలిపులిదగ్గిరకు వెళ్లారు.
ఓ రాజా! మాకు తీర్పు చెప్పు.
ఏమయింది ఏమిటి సంగతి!
రెండు జీవాలూ తమ గోడు చెప్పుకోవడం ప్రారంభించాయి.
ఆగండి. ఆగండి. నాకు కొంచెం చెవుడు. దగ్గరగా వచ్చి చెప్పండి.
అమాయకంగా ముందుకు నడిచిన జీవాలు పులి పంజాలో చిక్కుకు పోయాయి.
…క్షణాల్లో వాటిని తిన్నది.
మన గొడవలు మనమే పరిష్కరించుకోవాలి. అదే ఉత్తమం. చూశావా.. ఇప్పుడేమయిందో..!


పాముా, ఎలుకా...
ఒక పాములవాడు పామునొకదాన్ని పట్టి బుట్టలో పెట్టాడు.
ఒక ఎలుకని కూడా పట్టి బుట్టలో పడవేశాడు.
దీనితో పాము కడుపు నిండుతుంది బుద్ధిగా ఉంటుంది.
పాము తల ఎత్తి, ఎలుకని తినబోయేలోగా...
నన్ను కాపాడు. నీకు స్నేహం ఇస్తాను.
ాము దాన్నిపై జాలి చూపింది.
అది నీవల్ల ఏమవుతుంది. నాకు చాలా ఆకలిగా ఉంది. ఇలారా.


నన్ను తింటే నీ కడుపేం నిండుతుంది? ఉపాయంతో నువ్వు బయటపడే మార్గం చూపిస్తాను. కావలసినన్ని కప్పలని తినవచ్చు.
పెద్ద పెద్ద కప్పలు. నాకన్నా లావుగా ఉండే ఎలుకలు...
ఇది చెప్పింది నిజమే. చూద్దాం. ఆనక ఎలాగా...
సరే నిన్ను చంపను. బయటపడే మార్గం ఏమిటి?
నీ పడగ ఎక్కి ఒక మంత్రం జపిస్తాను.
అది పూర్తి కాగానే నిన్ను పిలుస్తాను. కళ్ళు మూసుకుని కదలకుండా కూర్చో.
అలాగే. చెప్పినట్లే



పాము కనులు మూసింది
ఎలుక దాని పడగ
ఎక్కింది...
...బుట్టకి కన్నం చేసింది...
...చటుక్కున బైట పడింది.
కాసేపటికి బుట్టలోని పాము కనులు
తెరిచింది...
...కన్నంలోంచి తనుకూడా బయట పడింది.
అబ్బ మళ్ళీ స్వేచ్ఛ లభించింది. ఆకలి వేస్తోంది. అన్నట్టు ఎలుక ఏదీ?
వృధాగా అటూ ఇటూ
చూసింది.
ఎక్కడికి పోగలదు? దాని పని పడతాను.



కొన్ని రోజులకు ఎలుక ఉన్న కలుగుని పసికట్టింది పాము.
అమ్మయ్య దారికొచ్చింది. తగిన బుద్ధి చెప్పాను.
మిత్రమా! కృతజ్ఞతలు తెలుపుకోనియ్యి. బయటికిరా మాట్లాడుదాం.
మనం మిత్రులం కాదు. నువ్వు నా శత్రువువి. నన్ను చంపుతావు. ఏదో నాటకం ఆడాను అంతే
స్నేహం సమానుల మధ్య ఉంటుంది. మన మధ్య కాదు.
అబ్బో.. తెలివికి తక్కువ లేదు. ఏం చేస్తాం ఇంకెవరినైనా వెదకాలి



తెలివితక్కువ బ్రాహ్మణుడు
గార్గుడనే బ్రాహ్మణుడు ఒక దుర్గమారణ్యంలో దుర్గాదేవిని ప్రసన్నం చేసుకోవాలని తపస్సు చేశాడు.
అతని భక్తికి మెచ్చి దేవి ప్రత్యక్షం అయింది
బ్రాహ్మణుడా నీ దీక్ష ప్రశంసనీయం. ఏమి నీ కోరిక?
తల్లీ. నాకు సంజీవిని* ప్రసాదించు.
దేవి చేతిలో చిన్న కొమ్మ వెలిసింది.
చనిపోయిన వారిని బతికించాలంటే దీని పసరు రెండు చుక్కలు చాలు.
అలా బ్రతికిన వారు పూర్వం కన్నా దృఢంగా ఉంటారు.



పైగా ఈ కొమ్మలు ఎన్నాళ్ళున్నా వాడిపోవు.
దేవి అదృశ్యమయింది.
గార్గ్యుడు ఆనందంగా ఇంటికి నడిచాడు.
దీంతో నా గ్రామంలో చావు అన్నది లేకుండా చేస్తాను. నిరంతరం ఆనందం పొంగిపొరలుతుంది.
గ్రామంలో నా ప్రాముఖ్యం పెరుగుతుంది. గ్రామ పెద్దని కూడా అవుతాను.



అకస్మాత్తుగా అతనికి సందేహం వచ్చింది.
దేవి పలుకులు నిజమేనా? లేక అబద్ధమా? ఈ ఆకుల్లో మహాత్మ్యం ఉందా, లేదా...
మార్గమధ్యంలో అతనికి చచ్చిన పులి కనిపించింది.
ఏ సంగతీ పరీక్ష చేస్తే సరి!
మరో ఆలోచన లేకుండా దాని మీద పసరు పోశాడు.
పులి మీద ఆ బిందువులు పడగానే...
పులి కదలడం ప్రారంభించింది.
అబ్బ... ఆకలి!!!



ఇందులో మహాత్మ్యం ఉంది.
పులి ఒక్కసారి తీవ్రంగా గాండ్రించింది. అప్పుడు..
గుర్.ర్..
అయ్యో దేవుడా! ఎంత పని చేశాను. పరుగెత్తాలి.
పులి చూడనే చూసింది...
ఒక్కసారి మీద పడింది...



ఆడచిలుక
వేటగాడు
ఒకనాడు చిలుక గుడ్లు పెట్టింది.
ఒకానొక అడవిలో ఒక చిలుక పెద్ద చెట్టుమీద గూడు కట్టుకొని ఆనందంగా ఉండేది. దాపునే మరో చెట్టు కింద తొర్రలో ఒక పాము ఉండేది.
ప్రేమగా వాటిని పొదుగసాగింది.
మరొక చెట్టుమీంచి వేటగాడు ఇది చూశాడు
ఓహో కదిలిందే.. శుభం.
ఒకనాడు గుడ్లు పగిలి పిల్లలు బయట పడ్డాయి.
ఆహా ఎంత అదృష్టం చిలక పిల్లల్ని అమ్మి డబ్బు చేసుకుంటాను



చీప్ చీప్...
నెమ్మదిగా ఉండండి. ఇప్పుడే ఆహారం తీసుకు వస్తాను.
చిలుక వెళ్ళగానే వేటగాడు ఎక్కేశాడు...
గూటిలో చేయి వేశాడు
చీప్ చీప్
ఆడు చిలుక అప్పుడే తిరిగి వచ్చింది.
నా పిల్లల మీద ఇంత అఘాయిత్యమా..!
దీనంగా ఏడుస్తూ వేటగాడి దగ్గరికి వెళ్ళింది.
ఇంకెక్కడా ఏమీ దొరకలేదా? నా చిన్నారి పాపలు ఇంకా కళ్ళైనా తెరవలేదు వాళ్ళే కావలసి వచ్చారా నీకు?



ఎందుకూ ఏడుస్తావు? నేనేం చంపనులే. వీటిని పెంపుడు పక్షులుగా అమ్ముతాను. ఏ హానీ చెయ్యను.
ఇప్పుడు చెయ్యకపోవచ్చు అవి బాగా ఎదిగాక...
మానవత్వం లేదు. అబద్ధాలు కూడా చెప్తున్నాడు గుణపాఠం చెప్పాలి.
నీకు కావలసింది డబ్బే అయితే నా పిల్లల్ని వదిలి వెళ్ళు నీకు కావలసినంత బంగారం ఇస్తాను.
ఎలా తెచ్చి ఇస్తావు?
ఒక ధనవంతుడు తన సంపదనంతా ఇక్కడ దాచుకున్నాడు. నేను చూశాను.



నమ్ము, నా
పిల్లల్ని వదిలేస్తే
అదీ ఎక్కడుందో
చూపిస్తాను.
వేటగాడు క్షణం
ఆలోచించాడు.
బంగారం అంతా
తీసుకున్నాక
చిలుకనీ, పిల్లల్నీ కూడా
తీసుకుపోతాను
ఒక్కదెబ్బకి...
ఇదుగో,
నీ పిల్లలిని
గూట్లో పెట్టాను.
బంగారం
ఏదీ?
నాతో
రా!


పాము ఉన్న చెట్టు మొదలు దగ్గరికి తీసుకు వెళ్ళింది.
ఆ కన్నంలో చేయి పెట్టి కావలసినంత బంగారం తీసుకో.
ఆ మాట విన్నదే తడవుగా చేయి పెట్టాడు.
మరుక్షణంలో—
అబ్బా!!! పాము కరిచింది.
క్షణాల్లో విషం దేహమంతా వ్యాపించి నేల కూలాడు.
నా పిల్లల్ని రక్షించుకోవడానికి అతన్ని చంపాను. ఏం చెయ్యను మరి?


తెలివిలేని కొంగ
చాలాకాలం క్రితం – ఒక సరోవర తీరాన ఉన్న కొబ్బరి చెట్టు మీద ముసలి కొంగ ఒకటి ఉండేది.
సరస్సు ఎండిపోసాగింది. ఉన్న చేపలు కొంగకి చాటూచాటీగా సరిపోతాయి. అయినా ఆ ప్రాంతం విడిచి వెళ్లదు కొంగ.
ఇతర కొంగలు కూడా ఇక్కడికి వచ్చి నా అదృష్టం చూస్తే బాగుండును
ఒకరోజు ఆకాశంలో కొంగలగుంపుని చూసింది.
ఆగండి దయచేసి ఆగండి!
కొంగలనాయకుడు అటు చూశాడు.
ముసలి కొంగ పిలుస్తోంది. సంగతేమిటో చూసి వద్దాం.


అన్నీ అక్కడికి చేరుకున్నాయి.
నా మాట విని వచ్చినందుకు సంతోషం. నా అతిథులుగా కొన్నాళ్ళు ఉండండి. కొబ్బరి చెట్లు మీద ఉండొచ్చు. సరస్సులో చేపలన్నీ మీవే...
మంచిదే కాని మూర్ఖపు కొంగ ఇది. దానికి సరిపడా ఆహారము లేదు. ఇక మేము పోయితే...
ఆ కోరికని కొంగల నాయకుడు మన్నించలేదు.
మీ ఆదరానికి ధన్యులం. కాని మా దారిన మేం పోతాం
అవును మా నాయకుడు చెప్పినట్టే చేస్తాం
నీకు సరిపడా ఆహారం ఉందిప్పుడు. మేము కూడా తింటే నీకు
నా ఆహ్వానం మన్నించక పోతే ప్రాణత్యాగం చేస్తాను.


ముసలికొంగ చెప్పినట్లు చేయక తప్పలేదు.
సరే నీ మాటే కానివ్వు.
రండి. చెట్టు ఎక్కుదాం
కొంగలన్నీ కొబ్బరి చెట్టు ఎక్కాయి.
ముసలికొంగ ఎంతో గర్వంగా ఎగిరింది.
ఇది మీ ఇల్లు అనుకోండి. ఆకలి వేస్తే నిర్మొహమాటంగా సరస్సులోని చేపలు తినండి. కావలసినన్ని ఉన్నాయి.
ముసలికొంగ మాట విని ఆ కొంగలన్నీ విందు చేసుకున్నాయి.
నీకన్నా ఎక్కువ తింటాను.
నీ వల్ల కాదు.
ఇప్పటికి ఆరు తిన్నాను. మీరెవరయినా అన్ని తినగలరా?
ఇలా పందేలు వేసుకుని సరస్సుని ఖాళీ చేశాయి.
అయ్యో! ఒకటున్నా లేదే! సాయంకాలం సంగతి ఏమిటి? వాళ్ళు వెళ్లాక నా గతి ఏమిటి?


ముసలికొంగ దుఃఖించడం ప్రారంభించింది. కాని ఏం లాభం? సాయంకాలం కొంగలరాజు వచ్చి—
మిత్రమా! సరస్సులో మరేం లేవు. మేమిక పోతాం. నీ ఆతిథ్యానికి మా కృతజ్ఞతలు. ఆకలితో మా వాళ్ళు ఉండలేరు.
అలా అని ఎగిరాడే కాని కొంగల నాయకుడు లోలోపల విచారించాడు.
ఎగరడానికి కూడా శక్తి లేదు పాపం! నా మాటయినా విన్నాడు కాదు. మూర్ఖుడు... ఇంకెన్నాళ్ళో బతకలేడు!
కొన్ని రోజుల తరవాత-ఆకలికి